
# జోరందుకున్న 'కారు' ప్రచారం

- గడపగడపకూ నవరత్నాల మ్యానిఫెస్టోపై అవగాహన
- ప్రచారంతో గుమ్మడిదల గులాబీమయం

గుమ్మడిదల, నవంబర్ 3 : పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాల మ్యానిఫెస్టోను బీఆర్ఎస్ నాయకులు ఓటర్ల వద్దకు వెళ్లి ప్రచారం చేస్తూ చైతన్యం చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మితే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో వెనుకబడుతుందన్నారు. శుక్రవారం గుమ్మడిదలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి తరపున ప్రచారాన్ని నిర్వహించారు. జడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఎంపీపీ సద్ది ప్రవీణావిజయభాస్కర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, ఇందెల సురేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మహ్మద్‌హుస్సేన్, గ్రామకమిటీ అధ్యక్షుడు దాసరి ఆంజనేయులు నాయకుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామ కమిటీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు**

సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులైన కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరి పార్టీ కండువాలు కప్పుకున్నారు. శుక్రవారం గుమ్మడిదలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు జడ్పీటీసీ కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, ఇందెల సురేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు వేసి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

**మంబాపూర్, కొత్తపల్లి, గుమ్మడిదలలో ప్రచారం..**

గుమ్మడిదలతో పాటు కొత్తపల్లి, మంబాపూర్, నల్లవల్లి, వీరన్నగూడెం గ్రామాల్లో ఎమ్మెల్యే తనయుడు ప్రచారం నిర్వహించారు.

కారుగుర్తుకు ఓటేయాలని ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. వీరితోపాటు వైస్‌ఎంపీపీ మంజులా వెంకటేశ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు గూడెం సంతోష్‌రెడ్డి, సర్పంచ్‌లు నర్సింహారెడ్డి, రాజశేఖర్, దీపానరేందర్‌రెడ్డి, నవీనాశ్రీనివాస్‌రెడ్డి, మమతావేణు, ఆంజనేయులు, శంకర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో ప్రచారాన్ని నిర్వహించారు.



గుమ్మడిదలలో గడపగడపకూ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లును వేడుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు



గుమ్మడిదలలో కారుగుర్తుకు ఓటేయాలని ఓటరును కోరుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తనయుడు గూడెం విక్రమ్‌రెడ్డి

## దర్గాలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ప్రార్థనలు

అమీన్‌పూర్, నవంబర్ 3 : అమీన్‌పూర్ మున్సిపల్‌లోని పెద్ద చెరువు కట్ట పై ఉన్న దర్గాలో గ్యార్వీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చదర్ సమర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు చౌటకూరి బాల్‌రెడ్డి, కౌన్సిలర్లు కృష్ణ, కల్పనా ఉపేందర్‌రెడ్డి, జగదీశ్, కొల్లూరి చంద్రకళా గోపాల్, బిజిలి రాజు, మహాదేవరెడ్డి, మంజులా ప్రమోద్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు యూనుస్, సీనియర్ నాయకులు శేఖర్, మహిపాల్‌రెడ్డి, యాదగిరి, లింగారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.



దర్గాలో చదర్ సమర్పించేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## మహిపాల్‌రెడ్డికి అందరూ మద్దతు ఇవ్వాలి

అమీన్‌పూర్, నవంబర్ 3: బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతుగా అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి సతీమణి తుమ్మల సునీతారెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, జాయింట్ సెక్రెటరీ శైలారాణి, ప్రచార కార్యదర్శి ఉమ, కార్యదర్శులు ప్రియ, స్వాతి, అనిత, ట్రెజరర్ ప్రసన్న, సెక్రెటరీ కల్యాణి ప్రచారం నిర్వహించారు. అమీన్‌పూర్ మున్సిపల్‌లోని నరేంద్రనగర్ కాలనీ, పీఎన్ఆర్, నవ్య డెవెలపర్స్, నవ్య లేక్‌వ్యూ, సహస్ర బీహెచ్ఈఎల్, శంతన్ గ్రీన్‌ఫీల్డ్, సాయి అంబికా, దుర్గా హోమ్స్2, లాలాబాయి కాలనీ, టైలర్స్ కాలనీ, కేఎస్సార్ కాలనీ, లింగమయ్య కాలనీల్లో వారు ఇంటింటికీ ప్రచారం చేశారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గూడెం మహిపాల్‌రెడ్డి విజయానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న తుమ్మల సునీతా పాండురంగారెడ్డి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వ్యవసాయ, పీఏసీఎస్ అధికారులు

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కంది, నవంబర్ 3: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కంది మండల వ్యవసాయ అధికారి సారిక సూచించారు. శుక్రవారం కందిలో పీఏసీఎస్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2,203, బీ గ్రేడ్ రూ. 2,183 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఇంద్రకరణ్ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో శ్రీధర్ రెడ్డి, ఎఈవో కృష్ణవేణి, రైతులు పాల్గొన్నారు.

# అన్నివర్గాల సంక్షేమానికి పెద్దపీట

*తెల్లాపూర్‌లో బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపిన కరుమ, విశ్వకర్మ సంఘాలు*

రామచంద్రాపురం, నవంబర్ 3 : అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీలోని తెల్లాపూర్ గ్రామంలో శుక్రవారం కురుమ సంఘం, విశ్వకర్మ సంఘం సంయుక్తంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాయి. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకుముందు కొల్లూర్ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నుంచి తెల్లాపూర్ వరకు బైక్‌ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ ఒక్కరేనని కొనియాడారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో అన్ని కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మకుండా అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్‌కే పట్టం కట్టాలన్నారు.

కురుమ సంఘం, విశ్వకర్మ సంఘం ఏకగ్రీవ మద్దతు తెలిపినందుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలందరూ అభివృద్ధికి ఓటు వేసి ఆశీర్వాదించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు దేవేందర్‌యాదవ్, వైస్‌చైర్మన్ రాములుగౌడ్, ఏఎంసీ వైస్‌చైర్మన్ మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు లచ్చిరాం, శ్రీశైలం, నాగరాజు, బాల్జి, కో-ఆప్షన్ సభ్యుడు శ్రీపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, కురుమ సంఘం అధ్యక్షుడు గట్టుపల్లి మల్లేశ్, విశ్వకర్మ అధ్యక్షుడు శ్రీశైలం, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, చెన్నారెడ్డి, విష్ణు, నాయకులు పాల్గొన్నారు.



తెల్లాపూర్‌లో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న కుల సంఘాల యువకులు

## బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం



ఐడిఏ బస్తీలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు

బొల్లారం, నవంబర్ 3: ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బొల్లారం మున్సిపాలిటీలోనీ ఐడీఏ బస్తీలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడమే కాకుండా మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు చంద్రారెడ్డి, బాల్‌రెడ్డి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దంపతులకు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.

**పార్టీలో చేరిన యువకులు**

మున్సిపాలిటీ పరిధికి చెందిన పలువురు యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు హనుమంత్‌రెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.